# నయా ఉదారవాదం

## ఒక సంక్షిప్త చరిత్ర



డేవిడ్ హార్వే

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

# విషయసూచిక

ముందుమాట ........................................................ 4

పరిచయం .......................................................... 8

1. స్వేచ్ఛకు మారుపేరు ............................................ 13

2. మోసపూరిత, నిరంకుశపద్ధతుల్లో ప్రజామోద సాధన .............. 58

3. నయావుదారవాద రాజ్యం ....................................... 94

4. భూగోళికంగా అసమాన అభివృద్ధి.............................. 128

5. “చైనా లక్షణాలతో” నయా ఉదారవాదం ......................... 172

6. బోనులో నయా ఉదారవాదం.................................... 216

7. స్వేచ్ఛకు అవకాశాలు .......................................... 258

వివరణలు :...................................................... 290

# 1

# స్వేచ్ఛకు మారుపేరు

ఏదైనా ఒక ఆలోచనా విధానం, అది హేతుబద్ధమైనది కాకపోయినప్పటికీ, ఆధిపత్యం చెలాయించాలంటే, మనకు తట్టే ఆలోచనలు, సహజసిద్ధమైన భావనలు, మనం కట్టుబడిన విలువలు, మన కోర్కెలతో పాటు, అది సాధ్యమయ్యేందుకు మనం నివసిస్తున్న ప్రపంచంలో సహజ సిద్ధంగా వున్న అవకాశాల కనుగుణంగా ఒక విధానపరమైన (సైద్ధాంతిక) వ్యవస్థను నెలకొల్పుకోవాలి. అది విజయవంతమైతే, ఈ ఆలోచనా విధానానికి సంబంధించి ఏర్పాటు చేసిన వ్యవస్థలను ఏ విధంగానూ ప్రశ్నించకుండా ఆమోదించే స్థాయిలో, అది ప్రజల సాధారణ ఆలోచనా విధానంలో అంతర్భాగంగా మారుతుంది. నయాఉదారవాద సిద్ధాంత ప్రతిపాదకులు మానవతావిలువలు, వ్యక్తిగత స్వేచ్ఛవంటి రాజకీయ ఆదర్శాలను "నాగరికతకు కీలకమైన అంశాలుగా" ఎంచుకున్నారు. తప్పక అనుసరించదగిన, ఆకర్షణీయమైన ఈ ఆదర్శాలను ఎంచుకోవడం ద్వారా వారు చాలా తెలివిగా వ్యవహరించారు. ఈ విలువలకు ఫాసిజం, నియంతృత్వ ప్రభుత్వాలు, కమ్యూనిజం నుండే కాక, వ్యక్తులు తాము స్వేచ్ఛగా ఎంపిక చేసుకునే పద్ధతికి బదులుగా, సమిష్టి నిర్ణయాలకు ఆస్కారమిచ్చే ప్రభుత్వ జోక్యం నుండి కూడా ముప్పు వాటిల్లనున్నదని, వారుగట్టిగా వాదించారు.

వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవం అనే ఆదర్శాలు మిక్కిలి శక్తివంతమైనవేగాక, చాలా ఆకర్షణీయంగా వుంటాయి. ప్రచ్ఛన్న యుద్ధం[C] ముగింపుకు రాకముందు, తూర్పు యూరపు దేశాలు, సోవియట్ యూనియన్‌లలో అసమ్మతి ఉద్యమాలతో పాటు, చైనాలోని తియనాన్మెన్ స్క్వేర్‌లో విద్యార్థుల ఉద్యమానికి ఈ ఆలోచనలు ఆజ్యం పోశాయి. 1968లో

పారిస్, చికాగోల నుండి బ్యాంకాక్, మెక్సికో నగరం వరకు ప్రపంచాన్నే కుదిపివేసిన విద్యార్థి ఉద్యమాలకు మరింత భావ ప్రకటనా స్వేచ్ఛ, తమ ఇష్టాయిష్టాల మేరకు నిర్ణయాలు తీసుకోవాలనే కాంక్ష కూడ కొంతమేరకు వూపునిచ్చింది. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే శక్తి, సామర్థ్యాలకు విలువనిచ్చేవారందరికీ సాధారణంగానే ఈ ఆలోచనలు చాలా ఆకర్షణీయంగా వుంటాయి.

సుదీర్ఘకాలంగా అమెరికా సాంప్రదాయాల్లో నిబిడీకృతమైన స్వేచ్ఛ అనే ఆలోచన యొక్క ప్రభావం ఇటీవల కాలంలో అమెరికా సమాజంలో విశిష్టమైన పాత్ర నిర్వహించింది. 2001 సెప్టెంబరు 11న అమెరికా మీద జరిగిన (9/11) దాడులను అనేకమంది, ఈ స్వేచ్ఛమీద దాడిగా భావించారు. సరిగ్గా సంవత్సరం తర్వాత సెప్టెంబరు 11 విషాద ఘటనను స్మరించుకునే సందర్భంగా అధ్యక్షులు జార్జ్ బుష్ మాట్లాడుతూ, "నానాటికి అభివృద్ధి చెందుతున్న శాంతియుతమైన ప్రపంచంలో మాత్రమే అమెరికా దీర్ఘకాలిక ప్రయోజనాలు పరిరక్షించబడతాయి" అని పేర్కొన్నారు. "చిరకాలం కొనసాగే అమెరికా ఆదర్శాలను అది ప్రతిబింబిస్తుందని, అమెరికా మిత్రులను ఐక్యం చేస్తుందనీ" కూడా ఆయన పేర్కొన్నారు. "తరతరాలుగా పాతుకుపోయిన శత్రువు మీద, స్వేచ్ఛకు విజయం ప్రసాదించే అవకాశం మానవజాతి చేతుల్లోవుంది. ఈ వున్నత లక్ష్య సాధనకు నాయకత్వం వహించేందుకు అమెరికా సిద్ధంగా వుంది" అని ఆయన ముగించాడు. ఆ తర్వాత కొద్ది కాలానికే అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన "జాతీయ వ్యూహాత్మక రక్షణ పత్రం"లో ఈ అంశం చేర్చడం జరిగింది. "స్వేచ్ఛ అనేది ప్రపంచంలోని ప్రతిస్త్రీ, పురుషునికి దేవుడిచ్చిన వరం" అని పేర్కొంటూ, "భూమి మీద అత్యంతశక్తి వంతమైన దేశంగా, స్వేచ్ఛను వ్యాపింపచేయడంలో మనకు బృహత్తరమైన బాధ్యతవుంది". అని కూడ చెప్పాడు.

ఇరాక్ మీద ముందస్తుగానే యుద్ధం చేయడానికి చేసిన ఆరోపణలు, చూపిన ఇతర కారణాలన్ని రుజువు కాకపోవడంతో, ఇరాక్‌కు స్వాతంత్రాన్ని ప్రసాదించడమే యుద్ధానికి సమర్థనీయమైన కారణంగా చూపాలని" అమెరికా అధ్యక్షుడు భావించాడు. ఇరాకీలు స్వతంత్రులయ్యారు. అయితే వారికి ఏ విధమైన "స్వాతంత్ర్యం" ఇవ్వాలని అమెరికా అధ్యక్షులు భావించారు? "స్వేచ్ఛ అనేది స్వారీ చేసేందుకు మంచి గుఱ్ఱమే. అయితే అది వేరే చోట స్వారీ చేసేందుకు మాత్రమే." అని ప్రముఖ సాంస్కృతిక విమర్శకులు మాచ్యూ ఆర్నాల్డ్ ఎంతో ముందు చూపుతో చేసిన వ్యాఖ్య నీ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. "సైనిక శక్తితో" తమకు బలవంతంగా బహుమతిగా ప్రసాదించబడిన ఈ "స్వేచ్ఛా అశ్వాన్ని" ఇరాకీ ప్రజలు ఏ గమ్యం చేరే వరకు స్వారీ చేయాల్సి వుందో?

# 2

# మోసపూరిత, నిరంకుశ పద్ధతుల్లో ప్రజామోద సాధన

నయాఉదారవాదం ఏవిధంగా సాధించబడింది? ఎవరు సాధించారు? 1970వ దశకంలో చిలీ, అర్జెంటైనా వంటి దేశాల్లో ఈ ప్రశ్నలకు సమాధానం తేలికగా, వెంటనే స్పష్టంగా, నిర్ణయాత్మకంగా లభిస్తుంది. అమెరికా ప్రభుత్వం ప్రోత్సాహంతో, ఆదేశాల్లోని సాంప్రదాయ సంపన్న వర్గాల మద్ధతుతో సైనిక తిరుగుబాటు జరిగింది. ఆ తర్వాత, శ్రామికవర్గంలో వ్యక్తమైన ఐక్యత, పట్టణ ప్రాంతాల్లో చెలరేగిన సామాజిక వుద్యమాలు, తమ అధికారానికి ముప్పు తెస్తాయని భయపడిన సంపన్న వర్గాలు, భయంకరమైన అణచివేతకు పూనుకున్నాయి. 1979 తర్వాత నయాఉదారవాద విప్లవానికి కారకులుగా చెప్పబడుతున్న మార్గరేట్ థాచర్, రోనాల్ట్ రీగన్‌లు దానిని ప్రజాతంత్ర పద్ధతుల్లోనే సాధించవల్సివచ్చింది. ఇంతటి భారీస్థాయిలో విధానపరమైన మార్పులు సాధించేందుకు, వీటి ప్రాతిపదికగా ఎన్నికల్లో విజయం సాధించేందుకు, వీలయినంత విస్తృత స్థాయిలో జనాభాలోని వివిధ తరగతుల ప్రజల మధ్య రాజకీయపరమైన ఏకాభిప్రాయం (సమ్మతి) సాధించవల్సివుంది. గ్రామ్‌సీ మాటల్లో చెప్పాలంటే, ప్రపంచ జ్ఞానం లేదా లోకజ్ఞానం (సాధారణంగా ప్రజల్లో ఉండే భావనలుగా దీనిని నిర్వచించవచ్చు) విలక్షణమైన పద్ధతిలో, ప్రజల ఆమోదాన్ని కూడగడ్తుంది. తరచుగా ప్రాంతీయ, జాతీయ సాంప్రదాయాల్లో లోతుగా పాతుకుపోయిన సామాజికపరమైన సంస్కృతిలో భాగంగా, సుదీర్ఘకాలంగా అనుసరిస్తున్న ఆచారాల నుండి, ప్రపంచ జ్ఞానం రూపొందించబడింది. ప్రజలెదుర్కొనే దైనందిన సమస్యలను విమర్శనాత్మకంగా విశ్లేషించి, వచ్చే నిర్ధారణల నుండి

రూపొందించబడిన మంచి జ్ఞానం (సద్భావన – Good sense), ప్రపంచ జ్ఞానం పరస్పరం భిన్నమైనవి. అందువలన ప్రపంచ జ్ఞానం లేదా లోకజ్ఞానం అనేది సాంస్కృతిక పరమైన పక్షపాత దృష్టితో నిజమైన సమస్యలను మరుగుపర్చి, ప్రజలను భ్రమలకు గురిచేసి తప్పు దోవ పట్టిస్తుంది. దేవుడు, దేశంలపట్ల నమ్మకం, సమాజంలో స్త్రీ స్థానం గురించిన అభిప్రాయాలు వంటి సాంస్కృతిక పరమైన సాంప్రదాయవిలువలు, మరియు కమ్యూనిస్టులు, వలసదారులు (వలస వచ్చి స్థిరపడినవారు), అపరిచితులు లేదా "ఇతరుల" ల నుండి భయంవంటి అంశాలను పెద్ద ఎత్తున వినియోగించి, ఇతర వాస్తవాలను మరుగుపర్చగలవు. అస్పష్టమైన నినాదాల మాటున అసలైన వ్యూహాలను మరుగుపర్చేందుకు, రాజకీయనినాదాలను వుపయోగించడం జరుగుతోంది. అమెరికన్లకున్న లోకజ్ఞానం పరిధిలో "స్వేచ్ఛ" అనే మాట ఎంత విస్తృత స్థాయిలో ప్రతిధ్వనిస్తుందంటే; సంపన్న వర్గాలు ఏ విషయాన్నైనా సమర్థించుకునేందుకు "ప్రజాబాహుళ్యాన్ని చేరే ద్వారాన్ని తెరిచే మాటగా "ఈ స్వేచ్ఛ" అనే మాట వుపయోగపడుతుంది. ఆ విధంగానే ఆనాటి అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్, అప్పటికే జరిగిపోయిన ఇరాక్ యుద్ధాన్ని సమర్థించుకోగలిగాడు. అందువల్లనే, రాజకీయ సమస్యలకు సంస్కృతి అనే ముసుగు వేస్తే, అవి యిక "పరిష్కారానికి నోచుకోని" సమస్యలుగా మిగిలిపోతాయిని, గ్రామ్‌సీ, నిర్ధారించాడు. రాజకీయపరమైన ఆమోదాన్ని రూపొందించిన తీరును అర్థంచేసుకోవాలంటే, సంస్కృతి ముసుగులో వున్న వీరు చేసే వాదనల్లోని రాజకీయ పరమార్థాన్ని గ్రహించడం నేర్చుకోవాలి.

అయితే నయాఉదారవాదానికి మరలేందుకు చాలినంత రాజకీయపరమైన ఆమోదాన్ని, ఏ విధంగా నిర్మించడం జరిగింది? ఇందుకు అనేక మార్గాలననుసరించడం జరిగింది. కార్పొరేట్ సంస్థలు, ప్రసారమాధ్యమాలు, విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు, చర్చిలు, వృత్తిరీత్యా నిపుణులైనవారి (ప్రొఫెషనల్స్) సంఘాలు, వంటి పౌర సమాజం లోని అనేక సంస్థల ద్వారా శక్తివంతమైన సైద్ధాంతిక భావనలను విస్తరింపజేయడం జరిగింది. కార్పొరేట్ సంస్థల నిధులు, మద్ధతుతో, పరిశోధకులు, మేధావులను నయాఉ దారవాదానికి అనుకూలంగా సమీకరించడం; ప్రసార మాధ్యమాలను వీలయినంత వరకు చేజిక్కించుకోవడం; అనేక మంది మేధావులను నయాఉదారవాద పద్ధతుల్లో ఆలోచించే విధంగా మార్చడం; వంటి చర్యల ద్వారా, నయావుదారవాదం మాత్రమే స్వేచ్ఛను గ్యారంటీ చేయగలదనే వాతావరణం సృష్టించడం ద్వారా, నయావుదారవాదానికి మద్ధతు

# 3

# నయావుదారవాద రాజ్యం

నయా వుదారవాద విధానంలో రాజ్యం యొక్క పాత్రను నిర్వచించడం అంతకష్టమైన విషయమేమీకాదు. సిద్ధాంతం ప్రతిపాదించిన నిబంధనల నుండి గణనీయంగా దూరంగా జరిగేందుకు వీలుగా నయావుదారవాద విధానాల ఆచరణ రూపొందింది. గత 30 సంవత్సరాల కాలంలో నయావుదారవాదం రూపొందిన అరాచక పద్ధతి, రాజ్యంలో అసమానతలతో కూడిన వివిధ సంస్థల అభివృద్ధి, వాటి అధికారాలు, విధులను పరిశీలిస్తే, నయావుదారవాద రాజ్యం ఒక అస్థిరమైన, పరస్పర విరుద్ధమైన అంశాలతోకూడిన రాజకీయ రూపమని స్పష్టమవుతుంది.

**సిద్ధాంతపరంగా నయావుదారవాద రాజ్యం :** సిద్ధాంతపరంగా నయావుదారవాద రాజ్యం బలమైన వ్యక్తిగత, ప్రైవేటు ఆస్తి హక్కులు, చట్టబద్ధపాలన, స్వేచ్ఛా మార్కెట్లు, స్వేచ్ఛా వాణిజ్యాలకు అనుకూలమైనది. వ్యక్తిగత స్వేచ్ఛలకు హామీయిచ్చేందుకు ఈ విధమైన వ్యవస్థాపరమైన ఏర్పాట్లు అత్యవసరమని ఆ సిద్ధాంతం నమ్ముతుంది. చట్టబద్ధమైన వ్యక్తులు (అంటే సంస్థలు), మార్కెట్‌లో స్వేచ్ఛగా ఒప్పందాలు కుదుర్చుకునే, ఒక చట్టబద్ధమైన పరిధిని ఈ నయావుదారవాదం నిర్దేశిస్తుంది. ఈ ఒప్పందాల పవిత్రతను, వ్యక్తులు స్వేచ్ఛగా కార్యకలాపాలు నిర్వహించుకునే హక్కును, భావప్రకటనా స్వేచ్ఛను, ఎంపిక చేసుకునే హక్కును, రాజ్యం పరిరక్షించాలి. అంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్వేచ్ఛలను పరిరక్షించేందుకు రాజ్యం హింసకైనా పాల్పడవల్సివుంటుంది. మరింత

విస్తృతార్థంలో స్వేచ్ఛా మార్కెట్లకు, స్వేచ్ఛావాణిజ్యానికి సంబంధించిన వ్యవస్థాగత పరిధుల్లో తమ కార్యకలాపాలను నిర్వహించేందుకు వాణిజ్య సంస్థలు, కార్పొరేషన్లు (చట్టపరంగా కార్పొరేషన్లను వ్యక్తులుగా పరిగణిస్తారు) స్వేచ్ఛ కల్గివుండడం మవులికంగా ఒక మంచి విషయంగా పరిగణించడం జరుగుతోంది. నూతన ఆవిష్కరణలకు (క్రొత్త విషయాలను కనుక్కోవడం), సంపద సృష్టికి, ప్రైవేటు సంస్థలు, పారిశ్రామికవేత్తల చొరవ కీలక అంశాలుగా పరిగణించడం జరుగుతోంది. సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు తేవడాన్ని ప్రోత్సహించేందుకు, మేధో సంపత్తి హక్కుల (ఉదాహరణకు పేటెంట్ హక్కులు)ను పరిరక్షించాలి. ఉత్పాదకతను నిరంతరం అభివృద్ధి చేయడం ద్వారా అందరికీ ఉన్నత స్థాయి జీవన ప్రమాణాలనందించవచ్చు. 'ఉవ్వెత్తున ఎగిసే కెరటం అన్ని పడవలను పైకెత్తుతుంది' లేదా 'ట్రికిల్‌డౌన్'[a] (ఉన్నత వర్గాల వారికి, వాణిజ్య, పారిశ్రామిక వర్గాల కిచ్చేరాయితీలు ఆటోమేటిక్‌గా పేదవర్గాలకు ప్రయోజనం చేకూర్చుతాయి – అను) అనే వుద్దేశంతో, స్వేచ్ఛా మార్కెట్, స్వేచ్ఛా వాణిజ్యం ద్వారా పేదరికాన్ని (దేశీయంగానూ అంతర్జాతీయంగానూ) నిర్మూలించవచ్చని నయావుదారవాదం భావిస్తుంది.

ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణపట్ల నయావుదారవాదులు అత్యంత ఆసక్తి చూపుతారు. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో స్పష్టమైన ప్రైవేటు ఆస్తి హక్కులు లేకపోవడాన్ని, ఆయాదేశాల ఆర్థికాభివృద్ధికి, మానవ జాతి సంక్షేమానికి ఒక అత్యంత ప్రధానమైన ఆటంకంగా పరిగణించడం జరుగుతోంది. సాధారణ ప్రజలకు విషాదం (Tragedy of commons భూమి, నీరు వంటి సాధారణ ప్రజలకవసరమైన సహజ వనరులను బాధ్యతారహితంగా దోపిడీ చేసే పోకడలు)గా చెప్పుకునే పరిస్థితుల నుండి రక్షణ పొందేందుకు, భూమికి హద్దులు నిర్ణయించుకునే విధంగా కంచెవేసుకోవడం, ప్రైవేటు ఆస్తి హక్కులను దఖలుపర్చడం, వుత్తమమైన మార్గాలుగా భావించడం జరిగింది. గతంలో ప్రభుత్వం చేత నిర్వహించబడ్తున్న లేదా ప్రభుత్వ నియంత్రణలో వున్న రంగాలన్నింటినీ ప్రైవేటురంగానికి తరలించాలి. వాటి మీద వున్న అన్ని నియంత్రణలు తొలగించాలి. (వీటిలో ఏ విధమైన ప్రభుత్వ జోక్యం వుండరాదు) వ్యక్తుల మధ్య, వివిధ సంస్థల మధ్య, ప్రాంతాల మధ్య (ఉదాహరణకు : నగరాలు, ప్రాంతాలు, దేశాలు, ప్రాంతీయ విభాగాల మధ్య) పోటీని ఒక ఉత్తమ లక్షణంగా భావించడం జరుగుతోంది. అయితే మార్కెట్‌లో పోటీకి సంబంధించిన మూల సూత్రాలను మాత్రం సక్రమంగా పాటించాలి. ఈ మూల సూత్రాలు లేదా నిబంధనలు స్పష్టంగా నిర్ధారించబడని

# 4

# భౌగోళికంగా అసమాన అభివృద్ధి

1970 నుండి నయావుదారవాదం ప్రపంచ వ్యాప్తంగా సాధించిన ప్రగతిని చిత్రీకరించడం చాలా కష్టసాధ్యమైన విషయం. నయావుదారవాద విధానాలను తలకెత్తుకున్న దాదాపు అన్ని రాజ్యాలు ప్రారంభంలో యీ విధానాలను పాక్షికంగానే అమలు చేశాయి. ఈ రాజ్యాల్లో ఒకచోట, శ్రామిక మార్కెట్ల సరళీకరణ (కార్మికుల జీతాలు, పనిగంటలు, నియమకాలు, తొలగింపులు, పనిప్రదేశాల్లో మార్పులు వంటి విషయాల్లో యజమానులకు స్వేచ్ఛ కల్గించడం - అను), మరోచోట, ఆర్థిక కార్యకలాపాల మీద నియంత్రణల తొలగింపు, ద్రవ్య నియంత్రణ విధానం (మానెటెరిజం) అమలు, ఇంకొకచోట ప్రభుత్వ యాజమాన్యంలోని రంగాలను ప్రైవేటీకరించే దిశలో చర్యలు చేపట్టడం, వంటి చర్యలతో నయావుదారవాద విధానాల అమలు క్రమం ప్రారంభమైంది. నయావుదారవాద విధానాల అమలువల్ల తలెత్తిన కొన్ని మింగుడుపడని అంశాలు మరింతగా బహిర్గతం కావడంతో, సోవియట్ యూనియన్ పతనం వంటి సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో చేపట్టిన సమూల మార్పులను, ఆ తర్వాత నెమ్మదిగా తిరగతోడడం జరిగింది. రాజకీయాధికారం చేతులు మారడం, పలుకుబడిగల్గిన శక్తులు ఒకచోట బలహీపడడం, మరొకచోట బలం పుంజుకోవడం వల్ల, వున్నతవర్గాల ఆధిపత్యాన్ని నెలకొల్పడం లేక పునరుద్ధరించేందుకు జరిగే పోరాటంలో ఒడిదుడుకులు ఏర్పడుతున్నాయి. స్థానికంగా చోటుచేసుకునే మార్పులకు, విశాలప్రాతిపదికన సంభవిస్తున్న మార్పులకు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకునేందుకు, నయావుదారవాదం భౌగోళికంగా అసమానంగా అభివృద్ధి చెందడానికి గల మూల కారణాలను వెదుకవల్సివుంది.

ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధిని సాధించడంలో ఎవరి నమూనా అత్యుత్తమమైనదో, వాణిజ్యానికి వాతావరణం ఎక్కడ బాగా సానుకూలంగా వున్నదో అనే విషయాలకు సంబంధించి, వివిధ ప్రాంతాల (రాష్ట్రాలు, ప్రాంతాలు నగరాలు) మధ్య పోటీ 1950, 60 దశకాల్లో అంతగా ప్రధానమైన విషయంగా లేదు. 1970 తర్వాత నగదురూపంలో వాణిజ్యం మరింతగా అభివృద్ధి చెందడంతోపాటు, బహిరంగ వాణిజ్య సంబంధాలు నెలకొల్పబడడంతో, యీ విధమైన పోటీకి ప్రాధాన్యత ఏర్పడింది. భౌగోళికంగా అసమానమైన అభివృద్ధికి కారణమైన యంత్రాంగం ద్వారా, నయావుదారవాదం సాధారణంగానే అభివృద్ధిని సాధించింది. విజయవంతమైన రాజ్యాలు లేదా ప్రాంతాలు తమ మార్గాన్నే అనుసరించవల్సిందిగా మిగిలిన వారందరి మీద ఒత్తిడి తెస్తారు. ఒకరిని మించి మరొకరు పోటీపడి ఏదో ఒక దేశం (జపాన్, జర్మనీ, తైవాన్, అమెరికా, లేదా చైనా), లేదా ప్రాంతం (సివికాన్‌వ్యాలీ (కాలిఫోర్నియా, అమెరికా) బవేరియా (జర్మనీలో ఒక రాష్ట్రం) థర్డ్ ఇటలీ (ఇటలీలో చిన్న సంస్థలు, వర్క్‌షాపుల సముదాయం వున్న ప్రాంతం) బెంగుళూరు, పెర్లరివర్ డెల్టా (చైనా) లేదా బోట్స్‌నానా (దక్షిణాఫ్రికాలో ఒకరిపబ్లిక్) లేదా చివరకు ఒకనగరాన్నో (బోస్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో షాంగాయ్, లేదా మ్యూనిచ్) పెట్టుబడి సంచయం విషయంలో (ప్రోగుచేయడం)లో అగ్రభాగాన నిల్పుతారు. కాని ఈ పోటీతత్వం వల్ల ఒనగూడిన ప్రయోజనాలన్నీ ఎక్కువ సందర్భాల్లో మూడు నాళ్ళ ముచ్చట అని రుజువయియింది. ఇది ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలో అసాధారణమైన అనిశ్చితిని సృష్టిస్తుంది. అంతేగాక, నయావుదారవాద ప్రకంపనలు వెలువడ్డాయనే విషయంతో పాటూ, కొన్ని ప్రధాన కేంద్రాల నుండి వీటిని వ్యూహాత్మకంగా ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహించడం జరిగిందనేది కూడ వాస్తవం.

అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్‌లు యిందుకు మార్గం చూపాయనేది కూడ స్పష్టమే. కాని ఏ దేశంలోనూ యీ నయావుదారవాద మలుపు సమస్యలు లేకుండా జరగలేదు. థాచర్, సామాజిక గృహ నిర్మాణాన్ని, ప్రజోపయోగ శాఖలను విజయవంతంగా ప్రైవేటీకరించ గలిగింది. కాని ప్రధాన ప్రజోపయోగ సర్వీసులైన జాతీయ ప్రజారోగ్యాన్ని, విద్యను ప్రైవేటీకరించలేకపోయారు. 1960 దశకంలో కీన్స్ ప్రతిపాదించిన ఆర్థిక విధానాన్ని[11] అమెరికాలో అనుసరించడం ద్వారా, యూరపులోని సోషల్ డెమోక్రాటిక్ రాజ్యాలు సాధించిన మేరకు కూడ విజయాలు సాధించడం (అమెరికాలో) సాధ్యంకాలేదు. అయినప్పటికీ, రీగన్ విధానాలకు పెద్దగా వ్యతిరేకత వ్యక్తం కాలేదు. ఏమైనప్పటికీ ఆయన ప్రచ్ఛన్న యుద్ధంలో[C] తలమునక లైవున్నాడు. అమెరికాలోని దక్షిణ, పశ్చిమ

# 5

# చైనా లక్షణాలతో నయా ఉదారవాదం

1976లో మావో మరణానంతరం నెలకొన్న రాజకీయ అనిశ్చిత పరిస్థితి, గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో ఆర్థిక మాంద్య పరిస్థితులునెలకొనడం, అనే రెండు ప్రధాన సమస్యలనెదుర్కొంటున్న చైనా, డెంగ్‌జియావోపింగ్ నాయకత్వంలో ఒక ఆర్థిక సంస్కరణల కార్యక్రమాన్ని ప్రకటించింది. (సాంస్కృతిక విప్లవకాలంలో మావో పేర్కొన్నట్లు) డెంగ్ రహస్యంగా "పెట్టుబడిదారీ పంథా" అనుసరించే వాడా, లేదా చైనా ఆర్థిక వ్యవస్థను పరిరక్షించుకుని, మిగిలిన తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాల్లో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి వువ్వెత్తున సాగుతున్న దశలో తమ ప్రతిష్ఠను నిలబెట్టుకునేందుకు, గత్యంతరం లేని పరిస్థితుల్లో (ఆయన) యీ సంస్కరణలు చేపట్టాడా, అనే విషయాలు మనం రూఢిగా తెలుసుకోలేము. ఈ సంస్కరణలు; తూర్పు, ఆగ్నేయాసియా దేశాల్లో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి, కేవలం యాదృచ్ఛికంగా ఒకే సమయంలో జరిగాయి. బ్రిటన్, అమెరికాలు నయావుదారవాద పరిష్కారమార్గాలకు మరలడంతో, అంతర్జాతీయంగా ప్రాధాన్యతగల్గిన యీ పరిణామాన్ని, (చైనా సంస్కరణలు చేపట్టడం), అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో అకస్మాత్తుగా జరిగిన ఒక సంఘటనగా గాక, వేరుగా పరిగణించడం సాధ్యం కాదు. ఈ సంస్కరణల అమలు ఫలితంగా, చైనాలో, నయా ఉదారవాద శక్తులు మరింతగా "నిరంకుశ కేంద్రీకృత నియంత్రణలో" వుండే, ఒక ప్రత్యేక తరహా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి దారితీసింది. చిలీ, దక్షిణ కొరియా, తైవాన్, సింగపూర్ వంటి దేశాల్లో నియంతృత్వానికి, పెట్టుబడిదారీ మార్కెట్‌కు మధ్య, అప్పటికే సన్నిహిత సంబంధాలు నెలకొనివున్నాయి.

చైనా, తన దీర్ఘకాల లక్ష్యమైన సమసమాజ నిర్మాణాన్నుండి వైదొలగకుండానే, ఉత్పాదకతను పెంచి ఆర్థికాభివృద్ధిని సాధించడానికి, వ్యక్తిగత స్థానిక చొరవను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని డెంగ్ వాదించాడు. పర్యవసానంగా, కొన్ని స్థాయిల్లో అనివార్యంగా అసమానతలు తలెత్తుతాయని, కొంతమేరకు దానిని సహించవల్సి వుంటుందనే విషయం కూడ అందరూ అర్థం చేసుకున్నారు. పౌరులందరికీ సంక్షేమాన్నందించే ఒక ఆదర్శవంతమైన సామాజిక అవగాహనతో "గ్జియావోకాంగ్" నినాదంతో డెంగ్ "నాలుగు (వ్యవసాయ, పారిశ్రామిక విద్యా మరియు శాస్త్రవిజ్ఞాన రక్షణరంగాలు) ఆధునికీకరణల" మీద తన దృష్టిని కేంద్రీకరించాడు. మార్కెట్ శక్తులు, చైనా ఆర్థిక వ్యవస్థ పరిధుల్లోనే పనిచేసే విధంగా సంస్కరణల నమలుచేయడం జరిగింది. ప్రభుత్వ అధీనంలోని సంస్థల మధ్య పోటీని ప్రోత్సహించడంవల్ల, అది, వుత్పత్తి విధానంలో నూతన పద్ధతుల ఆవిష్కరణకు, అభివృద్ధికి అవకాశాల కల్పనకు దారితీస్తుందని, భావించడం జరిగింది. మార్కెటు ధరలు నిర్ణయించే పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ఇది రాష్ట్రాలకు, ప్రాంతాలకు రాజకీయ, ఆర్థిక అధికారాలను వేగంగా వికేంద్రీకరించడమంత ప్రాధాన్యత గల్గిన అంశంగాలేదు. ప్రత్యేకంగా యీ చివరి చర్య ఎంతో వివేకంతో, సూక్ష్మ బుద్ధితో తీసుకున్నదని రుజువైంది. బీజింగ్‌లోని సాంప్రదాయక అధికార కేంద్రాలతో ఘర్షణలు నివారించడం జరిగింది. స్థానిక చొరవ నూతన సామాజిక క్రమానికి బాటలు వేసింది. విఫలమైన నూతన ప్రయోగాలను వదలివేయడం జరిగింది. దీనికి ప్రత్యామ్నాయంగా కఠినమైన ప్రభుత్వ పర్యవేక్షణలో, విదేశీవాణిజ్యానికి, విదేశీ పెట్టుబడులకు చైనా ఆర్థిక వ్యవస్థ ద్వారాలను తెరవడం జరిగింది. ఆ విధంగా ప్రపంచ మార్కెట్‌లో చైనా ఒంటరితనం అంతమైంది. ప్రారంభంలో, బీజింగ్‌కు దూరంగా హాంకాంగ్‌కు దగ్గరగా వున్న గువాంగ్ డాంగ్ ప్రావిన్స్‌కు, యీ ప్రయోగాలను పరిమితం చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవాలన్న ప్రధాన లక్ష్యంతో, చైనా మార్కెట్ ద్వారాలను బయటి ప్రపంచానికి తెరవడం జరిగింది. (అందువల్లనే విదేశీ పెట్టుబడికి, స్వదేశీ భాగస్వాములకు మధ్య జాయింట్ వెంచర్లకు ప్రాధాన్యత యివ్వడం జరిగింది). ఆర్థికాభివృద్ధి పర్యవసానంగా దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, వారికవసరమైన సరుకుల కొనుగోలు కవసరమైన విదేశీ మారక ద్రవ్య నిల్వలను సమకూర్చుకోవడం మరొక అంశం.

# 6

# బోనులో నయా ఉదారవాదం

అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థలు మాత్రమే, 2001 తర్వాత నెలకొన్న ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని తట్టుకుని నిలబడగలిగాయి. అయితే నయావుదారవాద విధానాల ప్రకారం నడుస్తోందని భావించబడుతున్న నేటి ప్రపంచంలో, యీ రెండు దేశాలు కీన్స్ ఆర్థిక విధానాలననుసరించే కీన్సీషియన్ రాజ్యాలవలె పనిచేయడమే, గమ్మత్తయిన విషయం. సైనికీకరణకు, వినిమయదారీతత్వాన్ని ప్రోత్సహించే తన విధానాలకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చేందుకు, అమెరికా లోటు బడ్జెటు విధానానికి పూనుకుంది. చైనా మాత్రం, బ్యాంకుల పారుబకాయీలను పూడ్చేందుకు, పెద్ద ఎత్తున మవులిక సదుపాయాల అభివృద్ధికి, స్థిరాస్తు (యంత్రాలు, భూమి, భవనాలు, వాహనాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి భౌతిక ఆస్తులు)ల్లో పెట్టుబడికి రుణాలు సమకూర్చింది. నయావుదారవాద ఆర్థిక విధానాలను సక్రమంగా, తగినంత పకడ్బందీగా అమలు చేయకపోవడానికి, ఆర్థిక మాంద్యం నిస్సందేహంగా ఒక సంకేతమని అసలు సిసలైన నయావుదారవాదులు వాదిస్తారు. ఇందుకు వీరు, ఐ.ఎమ్.ఎఫ్. కార్యకలాపాలను, కొందరి ప్రత్యేక ప్రయోజనాలకోసం అమెరికా బడ్జెట్ క్రమాన్ని నిరంతరం దారి మళ్ళించేందుకు, వాషింగ్టన్‌లో మంచి పారితోషికంతో లాబీయింగ్ చేస్తున్న వారిని, తమ వాదనలకు ప్రమాణంగా చూపుతున్నారు. కాని యీ వాదనలను నిరూపించడం అసాధ్యం. ఈ వాదనలు చేసేవారు “ప్రతివారు ప్రామాణిక మూల గ్రంథాల్లో పేర్కొన్న విషయాలననుసరిస్తే ప్రపంచంలో అన్ని సరిగానే వుంటాయని, వాదించే, పలువురు ఆర్థికశాస్త్రవేత్తల అడుగుజాడల్లోనే నడుస్తున్నారు.”

అయితే, వైరుధ్యాలతో కూడిన యీ అంశాలను గురించి, మరింత వక్రభాష్యాలు కొనసాగుతున్నాయి. ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త, జోసెఫ్ స్టిగ్లిట్జ్ పేర్కొన్నట్లు

"లోపభూయిష్టమైన ఒక సిద్ధాంతం ఆచరణలో విశృంఖలాగా మారడానికి", లేదా సాంప్రదాయవాద రాజకీయవేత్త జాన్‌గ్రే పేర్కొన్నట్లు తప్పుడు, "వూహాజనిత విషయాలను వివేకరహితంగా, గుడ్డిగా అనుసరించడానికి నయావుదారవాదవాదం కేవలం ఒక వుదాహరణ మాత్రమేనని", చేస్తున్న వాదనలను, ప్రక్కన పెట్టాలని నేను భావిస్తున్నాను. ఆ విధంగా చేసినట్లయితే, ఒక ప్రక్క కొనసాగుతున్న పెట్టుబడిదారీ విధానానికి, వేరొక ప్రక్క పాలకవర్గాధిపత్య పునరుద్ధరణ లేదా పునర్నిర్మాణానికి మధ్య, ఘర్షణాత్మక పరిస్థితి మిగులుతుంది. ఈరెండు లక్ష్యాల మధ్య నెలకొని వున్న తీవ్ర వైరుధ్యాలను పరిశీలిస్తే, కార్పొరేట్ సంస్థలు, సంపన్నులు చెల్లించే పన్నుల్లో కోత విధించేందుకు, అమితోత్సాహం చూపుతున్న బుష్ పాలనా యంత్రాంగం ఎవరి పక్షాన నిలుస్తుందనేది నిస్సందేహంగా స్పష్టమవుతుంది. అంతేగాక, సామాజిక అశాంతిని అణచివేయడానికి, అంతర్జాతీయంగా తన తరహా క్రమశిక్షణను నిర్బంధంగా అమలు చేసేందుకు విపరీతంగా ఖర్చు చేస్తూ, పౌర సంక్షేమ చర్యలకు చేసే వ్యయంలో కోతవిధిస్తున్న అమెరికా నిర్లక్ష్యపూరిత విధానాలు, కొంతమేరకు ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని ప్రేరేపించాయి. పెట్టుబడిదారీ వర్గంలోనే జాగ్రత్తగా ఆలోచించే కొందరు, "ఈ తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోయే ఐదేండ్లపాటు కొనసాగే అవకాశాలు ఎక్కువగా వున్నాయ"ని పాల్ వోకర్ (అమెరికా అధ్యక్షుని ఎకనామిక్ ఎడ్వయిజరీ బోర్డు మాజీచైర్మన్) వంటివారు చేసిన హెచ్చరికలను జాగ్రత్తగా ఆలకించారు. అంటే, పెట్టుబడిదారీ వర్గంలోని ఉన్నత స్థానాల్లో వున్నవారు గత ముప్పయ్యేండ్లుగా కూడబెట్టుకున్న సంపద, అధికారాల్లో కొంతభాగం వదులుకోవాల్సి వుంటుందన్న మాట! కఠిన నిర్ణయాలు తీసుకోవల్సిన పరిస్థితులు తలెత్తినప్పుడూ, పెట్టుబడిదారీ విధాన చరిత్రలోని 1873 సంవత్సరం లోనూ, 1920 దశకంలో సంభవించిన పరిణామాలను తలచుకోవడం జరుగుతోంది. దీనివల్ల ప్రయోజనం లేదు. ఆస్తిహక్కులు తమకు అత్యంత పవిత్రమైనవని, అనుల్లంఘనీయమైనవని, నొక్కి చెప్పిన ఆస్తిపరవర్గాలు, వ్యవస్థ కూలిపోతున్నా చూస్తూ వూరుకున్నారు గాని, ఎట్టి పరిస్థితుల్లోనూ, తమ ప్రయోజనాలను, అధికారాలను వదులుకోవడానికి మాత్రం సిద్ధపడలేదు. దివాళాలవల్ల దివాళా తీసిన వారి తరుపు న్యాయవాదులు లాభపడి, మిగిలిన వారు తీవ్ర కష్టాల్లో కూరుకుపోయినట్లు, వీరు మాత్రం తమ స్థానాలను పదిలం చేసుకుంటారుకాని, తమ స్వప్రయోజనాలను మాత్రం ఏనాడూ మరవరు. వీరిలో కొద్దిమంది నష్టాలపాలై వాల్‌స్ట్రీట్ కిటికీల్లోంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఇది సర్వసాధారణమైన విషయం మాత్రం కాదు. పెట్టుబడిదారుల ఆస్తుల స్వాధీనానికి, లేదా, హింసతో కూడిన విప్లవాత్మక చర్యల ప్రమాదానికి దారితీసే రాజకీయ వుద్యమాల గురించే, వీరి అసలు భయం. ప్రస్తుతం వారి అధీనంలో వున్న అత్యాధునిక సైనిక యంత్రాంగం (మిలిటరీ ఇండస్ట్రియల్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Naya+Udaravadam**

* * *